# క్రైస్తవులు ఎరుగవలసిన సత్యము

## The Truth Christians Know

### ఉపోద్ఘాతము

మనమీ అధ్యయనములోనికి, ప్రవేశింపకముందు, మూడవ భాగము ఉపో ద్ఘాతమునందలి **మూడవ విషయమును** జాగ్రత్తగా మరల పరిశీలించవలసిన అవసర మున్నది. దయచేసి, ఈ విషయములో "తెలిసికొను" అనుమాట తర్జుమా చేయబడిన రెండు గ్రీకు మాటలపై జాగ్రత్తగా శ్రద్ధపెట్టండి. ఇది అతి సూక్ష్మముగా ఉంది అయితే అర్థములో ఎంతో వ్యత్యాసమున్నది. "తెలిసికొను" అని తర్జుమా చేయబడిన మాటల యొక్క సూచనలు, ఈ పత్రిక యొక్క ఉద్దేశమును మనమెరిగి, అన్వయించుకొనుటకు అతి ముఖ్యమైనవి. "ది ఎక్స్‌పాండెడ్ వైన్స్ ఎక్స్పోజిటరీ డిక్షనరీ ఆఫ్ న్యూటెస్టమెంట్ వార్డ్స్" ప్రకారము "తెలిసికొను" అని తర్జుమా చేయబడిన గ్రీకు oida, మనకు ముందే తెలిసిన జ్ఞానము యొక్క సంపూర్ణతను సూచిస్తుంది. "తెలిసికొనుటకు" తర్జుమా చేయబడిన మరొక గ్రీకు మాట, ginosko, జ్ఞానమును పొందుటలో ప్రారంభమును లేక ముందుకు పోవుటను సూచిస్తుంది. ఏమి తెలియజేయబడినది మరియు ఒకనికేమి తెలుసు. అనువాటి మధ్య సంబంధమును కూడ ఇది సూచిస్తుంది.

ఈ తరువాత వాక్యములో యేసు ఈ రెండు గ్రీకుమాటలను వాడినాడు. "మీరు ఆయనను ఎరుగరు (eginoskate), నేనాయనను ఎరుగుదును (oida)" (యోహాను 8:55). మానవాళి కొరకైన తన తండ్రి చిత్తము తనకు తెలుసని ఆయన తన యొద్ద తర్ఫీతు పొందుతున్న తన అపొస్తులులతో చెప్పినాడు (యోహాను 4:34, 35). దేవుడు ఏమి ఆలోచిస్తున్నాడో, అనుభూతి చెందుతున్నాడో మరియు ఆయన ప్రవర్తన విధానము యేసుక్రీస్తునకు తెలుసు (యోహాను 5:19-21; 6:39-40; 8:19).ఈ సందర్భములో, యేసు ఎదుర్కొనిన పరిస్థితులలో తాను చూచిన వాటి యొక్క విలువ పద్ధతికి "ఎరుగు" (oida) అనేది సూచనగా ఉన్నది. ఈ విధముగా ఆయన తెలిసికొని ప్రజలతో మమేకమయ్యేవాడు (యోహాను 2:25). పైన చెప్పిన లేఖనము లలో oida, ginosko లను యేసు ఉపయోగించిన పద్ధతి, యోహాను తన పత్రికలలో వివిధ సందర్భములలో ఈ మాటలను ఎలా ఉపయోగించినాడో తెలిసికొనుటకు (ginosko) మనకు సహాయపడవచ్చును.

ఈ మాటను నేడు సాధారణముగా వాడుతుండగా, యేసు "లోక దృక్పథమే" దేవుని చిత్తమైయున్నది. తన తండ్రి చిత్తమును సంపూర్తిగా నెరవేర్చు కోరికతో, యేసు పరిస్థితులు గ్రహించినాడు, తీర్పులు చేసినాడు, దేవుని రాజ్యమును బోధించినాడు మరియు నీతిగా జీవించినాడు. "క్రీస్తు యేసునకు కలిగిన ఈ మనస్సును మీరును కలిగియుండుడి" ఫిలిప్పీ 2:5 అని పౌలు చెప్పినాడు. సాధారణముగా వాడబడిన మాట "దృక్పథమును" (ఉదాహరణ) అర్థము చేసికొనుటకు సందర్భము ఇదే.యేసు ఏ విధముగా ప్రజలను, పరిస్థితులను అర్థము చేసికొనినాడో ఆ దృక్పథము, దేవుని రాజ్యము కొరకైన ఆయన ప్రేమ మరియు అర్పణ ద్వారా రూపొందించ బడినది. ఆయన మనకు ప్రార్థించుట ఎలా నేర్పినాడు అను దానిలో ఇది అర్థము చేసికొనబడు తుంది; "మీ రాజ్యము వచ్చునుగాక, మీ చిత్తము పరలోకమందు నెరవేరునట్లు భూలోకమందు నెరవేరును గాక" మత్తయి 6:10.

మనదైనందిన జీవితములో ప్రతివ్యక్తి పరిస్థితులను వ్యాఖ్యానించు పద్ధతి కలదు. మనము గుర్తించినను, గుర్తించకపోయినను; మనము "లోక దృక్పథమును" కలిగి ఉన్నాము. యేసుక్రీస్తు యొక్క అవే వైఖరులను అవలంబించుటకు శ్రమపడుటలో, దేవుని వాక్యము నుండి క్రైస్తవులు మన మనస్సులలో రెండు జాబితాలను అభివృద్ధి పరచుకొంటాము. వాస్తవమని పిలువబడు దానిలో "ఏది మంచి ఏది చెడు అను దానిని గూర్చి ఈ జాబితాలు సత్యమైనవి," ఇది మన విశ్వాసము (రోమా 14:23; యాకోబు 4:17). మన దృక్పథములు రూపింపబడిన వాటినుండి ఇది మన విలువ పద్ధతి-మనమెదుర్కొను పరిస్థితులను తెలిసికొని వ్యాఖ్యానించు పద్ధతి. యేసు శిష్యులు వారు విద్యనభ్యసించు కాలములో, ప్రజలను, పరిస్థితులను దేవుని చిత్తానుసారముగా చూడగలిగిన సమర్థులు కారు లూకా 9:51-56; 18:15-17 చూడండి. వారింకా దేవుని తెలిసికొనుట (ginosko) నేర్చుకొంటున్నారు. క్రైస్తవులు పరిశుద్ధపరచ బడుటను గూర్చినదంతా ఇదే, "దేవుని ఎరుగుట" యోహాను 17:3.

యేసు "మీరు నన్ను ఎరిగియుంటే (eginoskete) నా తండ్రిని ఎరిగి యుందురు; ఇప్పటి నుండి మీరాయనను ఎరుగుదురు (eginoskete), ఆయనను చూచియున్నారని చెప్పెను" యోహాను 14:7. ఈ లేఖన భాగములో యేసు తన "తర్ఫీతు పొందు అపొస్తులుల"తో నేను ప్రజల పట్ల ఎలాంటి దృక్పథము కలిగి యున్నానో అలాంటిదే ఇప్పటినుండి మీరు కలిగి ఉంటారు. ప్రజల అవసరతలు దేవుడు చూచినట్లుగా వాటిని మీరు చూస్తారు (యోహాను 6:44; 7:16-18). "మీరు నన్ను పూర్ణముగా ఎరుగుదురు," అని యేసు చెప్పినట్లయితే, ఆయన oida అనే గ్రీకు మాట వాడి ఉండేవాడు. యేసు శిష్యులు, దేవుని ఎరుగుట (oida) కొరకు, వ్యక్తిగా యేసును మరి ఎక్కువ తెలిసికొనుటకు (ginosko) నేర్చుకొనుచున్నారు (యోహాను 12:44; 14:9). క్రైస్తవులు ఇప్పుడు యేసు శిష్యులు; కాబట్టి, మన గురి దేవుని ఎరుగుట (లూకా 10:23).

యోహాను పత్రికలోని దేవుని వాక్యమును సరిగా చదివి అర్థము చేసికొనుటకు oida మరియు ginosko అను రెండు గ్రీకు మాటలను మనము స్పష్టముగా అర్థము చేసికొనవలసిన అవసరం ఉన్నది. ఉదాహరణకు, 1 యోహాను 5:20లో పైన చెప్పిన ఆలోచనలను యోహాను

పట్టుకొనియున్నాడు; మనము సత్యవంతుడైనవానిని ఎరుగవలెనని (ginoskomen) దేవుని కుమారుడు వచ్చి మనకు వివేకమనుగ్రహించి యున్నాడని, (dianoia అనగా లోతైన ఆలోచన లేక ఇష్టము-ఒకని మనస్సు అవగాహన మరియు ఊహయొక్క అభ్యాసము) యెరుగుదుము (oida).

యోహాను మొదటి పత్రిక సందర్భములో మూడవ భాగము ఉపోద్ఘాతము నందు **మూడవ విషయములో** జమచేయబడిన ప్రతి లేఖనము ఉపయోగింపబడిన పద్ధతి మనము ఎరుగవలసి (ginosko) యున్నది. ఈ పాఠము యొక్క గురి, క్రైస్తవుల ముగా మనలో ప్రతి ఒక్కరము గ్రహీతలకు తెలిసిన వేదాంతములు మరియు నైతికతలు ఇంతకముందే ఎరిగియున్నామని (oida) తెలియజేయుట. 1 మరియు 2 యోహానును సరిగా అర్థము చేసికొనుట కొరకు గ్రహీతలకు ఏమి తెలుసని యోహాను అనుకొనియున్నాడో దానిని మనమెరుగవలెను. "మీరు సత్య **మెరుగని వారై**నందున నేను వ్రాయలేదు గాని, మీరు దానిని **ఎరిగియున్నం**దునను (oidate), ఏ అబద్ధ మును సత్యసంబంధమైనది కాదని ఎరిగియున్నందున మీకు వ్రాయుచున్నాను" 1 యోహాను 2:21 అని ఆయన చెప్పినాడు. తరువాత పాఠములో, "ginosko" అను గ్రీకు పనినుండి తర్జుమా చేయబడిన "ఎరుగుట"ను గూర్చి **మూడవ విషయము**లోని లేఖనము లను అధ్యయనము చేయుదుము.

## పాఠము

*కాబట్టి చిన్నపిల్లలారా, ఆయన ప్రత్యక్షమగునప్పుడు ఆయన రాకడయందు మనము ఆయన యెదుట సిగ్గుపడక ధైర్యము కలిగియుండునట్లు మీరాయన యందు నిలిచియుండుడి. ఆయన నీతిమంతుడని మీరెరిగియున్నయెడల నీతిని జరిగించు ప్రతివాడును ఆయన మూలముగా పుట్టియున్నాడని యెరుగుదురు (గ్రీకు ginos- kete)* *1 యోహాను 2:28, 29*

ఈ ప్రకటనతో, అపొస్తలుడైన యోహాను క్రీస్తు విరోధుల తప్పు బోధలను బహిర్గతముచేయుట నుండి తన మొదటి పత్రిక పని వైపునకు తన శ్రద్ధను త్రిప్పియున్నాడు. ఈ లేఖనము యొక్క ఆత్మీయ వెడల్పు, లోతు, క్రైస్తవుల నూతనజన్మ మరియు గుర్తింపు కలిగియుండుట; మనము యేసుక్రీస్తు ప్రత్యక్షత కొరకు విశ్వాసముతో ఎదురుచూచుచుండగా ఆయనలో సరైనది మనము చేయుట; మరియు దేవుని నీతి యేసు ద్వారా తెలియజేయబడుట, దాని ద్వారా మనము దేవుని పిల్లలముగా గుర్తించబడుట కలిగియున్నది. సహోదరులకు ఈ ఆత్మీయ ఉద్దేశములు బోధింప బడినవి; అయినప్పటికి, క్రీస్తు విరోధుల వలన వారి విశ్వాసములో వారుకొంత కోల్పోయినారు. ఈ లేఖనము యొక్క దండాన్వయము ఇలా చదువబడుతుంది: ఒక వేళ, "ప్రియమైన పిల్లలు" దేవుని నీతిని యేసు నడచిన రీతిగా అది బయలుపరచబడగా సరిగా అర్థము చేసికొని (eidate) యున్నట్లయితే, దేవుని ద్వారా పుట్టిన వారెవరో తెలిసికొను (ginoskete) స్థితిలో వారు ఉండి ఉండెడివారు. మరో విధముగా, వారు "బయటకు వెళ్ళినవారు" అని మరియు దేవుని "ప్రియమైన పిల్లలని" యోహాను పిలిచిన వారి మధ్య వ్యత్యాసమును గుర్తించియుండెడివారు (1 యోహాను 2:19). యోహాను పత్రిక యొక్క అసలైన మరియు ప్రస్తుత ఉద్దేశము, దేవుని సహవాసములో ఉన్నామని క్రైస్తవులు ఎరుగుట (oida) "దేవుని కుమారుని నామమందు విశ్వాసముంచు మీరు నిత్యజీవము గలవారని తెలిసికొనునట్లు (oida) నేను ఈ సంగతులను మీకు వ్రాయుచున్నాను" యోహాను 5:13 అని యోహాను చెప్పియున్నాడు. విషయమిదైయుండగా, క్రీస్తు విరోధులు "వెలుగులో నడుచువారు" కారు అని అసలు గ్రహీతలు ఎరిగియుండి ఉంటారు.

మన జీవిత ఎదురు దాడులలో, సరిగా దృష్టించుటకు మరియు నీతియుక్తమైన తీర్పులు తీర్చుటకు సరియైన పద్ధతులు రూపించుటకు క్రైస్తవులు తెలిసికొనవలసిన (oida) నిర్దిష్టమైన మూలాధారమైన బోధలు ఉన్నవి. ఒక మూలాధారమైన బోధ ఇది: "పాపములను తీసివేయుటకై ఆయన ప్రత్యక్షమాయెనని మీకు తెలియును (oida)" 1 యోహాను 3:5. క్రైస్తవులు సరియైనది చేయుట మన అభ్యాసముగా చేసికొందురు; అనగా యేసు ప్రవర్తన (నడక) ద్వారా తెలియ పరచబడిన దేవుని నీతి నందలి విశ్వాసమునకు మనము విధేయులమైయున్నాము (1 యోహాను 2:6; రోమా 1:5, 16, 17). అదే సమయములో, మనము యేసుక్రీస్తు యొక్క యాజకత్వ ములో విశ్వాసము కలిగిఉన్నాము; కాబట్టి, యేసు నీతిమంతుడైనట్టుగా క్రైస్తవులు నీతిమంతు లుగా లెక్కించబడతారు (1 యోహాను 2:1, 2; 3:4-7). మూడవ భాగము, మూడవ పాఠము చూడండి.

"క్రీస్తునందు" మన జీవితములను పరిపాలించునట్లు దేవుని నీతి దానము ఇతర కృపలను అనుమతిస్తుంది. రోమా 5:21; 1 యోహాను 1:7 చూడండి. మనము నీతిని అభ్యసించుట వలన మనము తిరిగి జన్మించినామని మనకు తెలుసు; మరో విధముగా, క్రైస్తవుల అలవాట్లు మన విశ్వాసపు అద్దములు (యాకోబు 1:22-25; రోమా 6:13). మనము పాపమును మన అభ్యాసముగా చేసికొనము; అయినప్పటికి, మనము పాపము చేసిన యెడల మనకు ఉత్తరవాది ఉన్నాడు, "యేసుక్రీస్తు మన పక్షముగా తండ్రితో మాట్లాడుతాడు" 1 యోహాను 2:1. "సకల దుర్నీతి పాపము; అయితే మరణకరము కాని పాపము కలదు" 1 యోహాను 5:17. కాబట్టి విశ్వాసులైన క్రైస్తవులు దేవునితో సమాధానము కలిగియున్నారు (రోమా 5:1). దేవునితో సమాధానము కలిగియుండుట వలన రూపొందిన మన దృక్పథము ద్వారా, దోషారోపణలేని మన స్వాక్షితో మన బలహీనతలను కనుగొని వాటిపై "పనిచేస్తాము" (హెబ్రీ. 10:1-7). శుద్ధమనస్సాక్షితో మనలను మనము పరీక్షించు కొను సామర్థ్యము కలిగియుండుట వలన, పాపములను ఒప్పుకొనుటకు మనము ఇష్టపడు చున్నాము తద్వారా మన లోతైన శీల సమస్యల ముసుగుతీస్తున్నాము. "కొండమీద ప్రసంగము"

అని పేరు పెట్టబడిన నా పుస్తకము, నా వెబ్‌సైట్‌లో ఇంగ్లీషు, తెలుగులో పోస్టు చేయబడినది. www. kingdomofchrist.info

ఆరోగ్యకరమైన ఆత్మీయ విలువ పద్ధతి కొరకు అత్యవసరమైన మరొక మూలా ధారమైన ధాతువు, మన గుర్తింపు-మన **మెవరము**. దీనితోపాటు, మన నూతన జన్మ ప్రారంభములోనే మన జీవిత ముగింపును మనము చూడవలసిన అవసరమున్నది (1 పేతురు 1:3-5). ప్రతి క్రైస్తవునికి, మన భౌతిక శరీరములలోని "ఆత్మ" ఉనికి యొక్క ఆత్మీయ దృక్పథము అవసరము (యాకోబు 2:26). క్రైస్తవులు ఎరుగవలసిన (oida) వేదాంతములను యోహాను తెలియజేసినాడు.

> *ప్రియులారా, ఇప్పుడు మనము దేవుని పిల్లలమైయున్నాము. మనమిక ఏమవుదుమో అది ఇంకా ప్రత్యక్షపరచబడలేదు గాని ఆయన ప్రత్యక్షమైనప్పుడు ఆయనయున్నట్లు గానే ఆయనను చూతుము గనుక ఆయనను పోలియుందుమని యెరుగుదుము. ఆయన యందు ఈ నిరీక్షణ పెట్టుకొనిన ప్రతివాడును ఆయన పవిత్రుడైయున్నట్టుగా తన్ను పవిత్రునిగా చేసికొనును. 1 యోహాను 3:2, 3*

ప్రజలందరికి ఆత్మలలో దేవుడు సృష్టించిన సహజ అవసరతలు, మనము "దేవుని కుమారులు"గా గుర్తింపు కలిగి ఉండవలెనని కోరుతున్నాయి. రోమా 8:16, 17; ఫిలిప్పీ. 2:14-16 చూడండి. మనము ఈ గుర్తింపు కలిగి ఉండవలెను ఎందుకనగా మనము సృజింపబడుటకు ఒకేఒక కారణము ఇదే (యెషయా 43:6, 7; హెబ్రీ. 2:10). సాధన మరియు మహిమ కొరకైన మన అవసరతల తృప్తికొరకు కుమారత్వము మనకు నిరీక్షణ నిస్తుంది. దేవుడు ప్రతి మానవునిలోను బలమైన భద్రత అవసరతను నాటియున్నాడు; కాబట్టి, ఇప్పుడు యేసు కలిగియున్న పునరుత్థాన శరీరములో దేవుని రాజ్యమునందలి మన జీవము యొక్క స్వాస్థ్యముతో దేవుని పిల్లలముగా మనలను మనము చూచు కొనునట్లు, క్రైస్తవులు "తెరువబడిన విశ్వాసద్వారము" కలిగి ఉన్నారు. అపొ. కార్య. 14:27; 2 పేతురు 1:10, 11; ప్రకటన 21:7 చూడండి. భౌతిక మరణము నుండి బ్రతుకుట కొరకైన విషమ పరిస్థితులు మంచివి కావు ఎందుకనగా, మరణము సంభవింపక ముందు యేసు రాకపోయినట్లయితే, "ఒకరి తరువాత ఒకరు మరణిస్తారు." అయినప్పటికి, మనమిప్పుడు అనుభవిస్తున్న శరీరములు కాక యేసు శరీరములాంటి శరీరములు మనకవసరమైయున్నవి (2 కొరింథీ. 5:1-5). యేసు యొక్కవ్యక్తిత్వము, శీలము మనకు తెలుసు. ప్రతి విశ్వాసియైన క్రైస్తవుని కొరకు దేవుడు ఎలాంటి శరీరములను కలిగి యున్నాడో మనకు తెలియదు.

"మనమెరిగిన" ఈ వేదాంతములు, లేఖనములను సరిగా చదువుట కొరకు మరియు మహిమ నుండి మహిమకు ఎదుగుచుండగా అతని, ఆమె క్రైస్తవ జీవితమును ఆనందించుటకు ప్రతి క్రైస్తవుడు చేయవలసిన సంకీర్ణ అధ్యయనములు (2 కొరింథీ. 3:18). ఈ పాఠములో ఈ అంశములలో ప్రతి దానిని పూర్తిగా ధ్యానించుటకు తగిన స్థలము లేదు. ఈ పాఠములో ఈ "ప్రాథమిక బోధలను" పరిచయము చేయుటకు మా ఉద్దేశము, యోహాను తన మొదటి పత్రిక యొక్క చివరి మూడు అధ్యాయములను ఎలా నిర్వహించినాడో అర్థము చేసికొనుట (హెబ్రీ. 6:1-3). "ఎరుగుట లేక తెలిసి కొనుట"గా తర్జుమా చేయబడిన రెండు గ్రీకు మాటల చుట్టూ అతడు విషయమును నిర్మించినాడు. యోహాను రచనలు చాలా సాధారణమైన పత్రములు; అయినప్పటికి, మనము సాధారణముగా వాటిని సమీపించినట్లయితే సరిగా అర్థము చేసికొనలేము. మనము శ్రేష్ఠమైన బైబిలు వ్యాఖ్యాన సూత్రములను ఉపయోగించవలెను. ఈ సూత్రములు సాధారణమైనవి ఎందుకంటె మన లౌకిక ఉత్తరములు తెరచినప్పుడెల్ల మనము వాటిని ఉపయోగిస్తాము.

ఇప్పుడు మనము "లోతుగా" ఎరుగ (oida) వలసిన రెండు ఇతర బోధలను ఆలోచన చేసినట్లయితే, మనము భయము లేకుండ జీవించవచ్చును.-ఒకే ఆలోచనలో యోహాను ఈ విలువైన రెండు విషయములను "మన" కొరకు పరిచయము చేసినాడు:

> *మనము సహోదరులను ప్రేమించుచున్నాము గనుక మరణములో నుండి జీవము లోనికి దాటి యున్నామని యెరుగుదుము (oida). ప్రేమ లేనివాడు మరణమందు నిలిచియున్నాడు. తన సహోదరుని ద్వేషించువాడు నరహంతకుడు; ఏ నరహంతకుని యందును నిత్యజీవముండదని మీరెరుగుదురు (oida). 1 యోహాను 3:14, 15*

మానవుల "భూ జీవిత మార్గము"లో సాతాను ఉంచు సాధ్యమగు రెండుగొప్ప "ఆటంకములు," భయము, అపరాధము. దీనిని చేయుటకు అతడు సమర్థుడు ఎందుకనగా ఆదాము ఆజ్ఞను అతక్రమించుట ద్వారా మనము మంచి చెడులను ఎరుగు సామర్థ్యమును స్వతంత్రించుకొనియున్నాము (రోమా 5:15-17). అయితే దేవుని కుటుంబం కొరకు యేసు మరణాధికారమును సాతాను నుండి తీసివేసినాడు (హెబ్రీ 2:9-15). విడిపోవుట అనగా ముఖ్య అర్థము మరణము. మరణము యొక్క నిర్వ చనము, క్రీస్తునందలి దేవుని సహవాసము నుండి వేరగుట. మరణము యొక్కబహు క్లిష్టమైన నిర్వచనము ఏమనగా, మరణమనగా జీవితము యొక్క అధమ స్థాయి లేక జీవమని పిలువబడని ఉనికి; అయినప్పటికి, లోకములోని ప్రజలు అలాగే జీవిస్తున్నారు (రోమా 8:6, 7). లోకానుసారమైన జీవితశైలి కలిగిన ప్రజలను యేసు ఎరుగడు (మత్తయి 7:23; 1 యోహాను 2:15-17). మనము "దేవుని వలన పుట్టిన"ప్పుడు ఈ మరణము నుండే మనము దాటియున్నాము. మన "ప్రాచీన పురుషుని" యొక్క గుణ లక్షణములను క్రైస్తవులు విసర్జించుటే మరణము (ఎఫెసీ. 4:22-24). బహుశా, ప్రజలను అసహ్యంచుకొనుట నిత్యత్వపు జీవిత గుణము కాదు అని మనము ఎరుగుదుము (oida). మానవ ఆత్మలన్ని దేవుని దగ్గర నుండి వచ్చినవి మరియు ఆయన స్వరూప ములో రూపింపబడినవి (హెబ్రీ 12:9; యాకోబు 3:9-12). ప్రతి

వారిని ప్రేమింపవలె నను దేవుని ఆజ్ఞను అంగీకరించుట ప్రారంభించిన తోడనే మనము అసహ్యించు కొనుటను ఆపుదుము. మనము "మధ్యస్థముగా" జీవించుటకు వీలుపడదు.

వాస్తవానికి, యేసుక్రీస్తుకు సమానము కాని మన వైఖరులు మరియు శీల బల హీనతలన్ని పాపము (రోమా 3:23). "క్రీస్తునందు" దేవుని కృపను బట్టి మనము నీతిమంతులుగా తీర్చబడిన జీవితము కలిగిఉన్నాము. సంపూర్ణ హక్కులతో మనము దేవుని కుమారులమైయున్నాము (గలతీ. 4:5). ఇది మనలను మనము చూచుకొను దృశ్యము. మనము మరణములో నుండి జీవములోనికి దాటియున్నామని మనకు తెలుసు (oida), "మన యెడల దేవునికి ఉన్న ప్రేమను మనమెరిగిన వారమై (ginosko -నేర్చుకొని ఎదుగుట) దాని నమ్ముకొనియున్నాము" 1 యోహాను 4:16. సంగతే మనగా, దేవుని దైవిక జీవితమును గూర్చి మనము నేర్చుకొనక ముందు క్రైస్తవులవిలువ పద్ధతిలో వేదాంతములు, నైతికతలు పొందుపరచబడి ఉండాలి.

అతని ముగింపు మాటలలో, పరిస్థితులను దృష్టించుట కొరకు మరియు దేవుని మహిమ, మన సొంత ఎదుగుదల కొరకు వాటి ద్వారా ఎలా పని చేయవలెనో నిర్ణయిం చుట కొరకు పునాదిమీద కట్టబడుటకు యోహాను మరి రెండు "బండలను" ఇచ్చి యున్నాడు. మనము తప్పనిసరిగా "మన విశ్వాస పరీక్షను" ఎదుర్కొంటాము. వాటిలో మనమెలా వ్యవహరిస్తామను దానిలో శ్రమలు వ్యత్యాసమును కలిగిస్తాయని మన మెలా చూస్తాము? హెబ్రీ గ్రంథకర్త "శిక్షా ఫలము పొందుటకై మీరు సహించుచున్నారు; దేవుడు కుమారులనుగా మిమ్మును చూచుచున్నాడు అని వ్రాసి, మరల "తండ్రి శిక్షింపని కుమారుడెవడు?" హెబ్రీ. 12:7 అని అడుగుచున్నాడు. మన విశ్వాస పరీక్షను మనము నేర్చుకొను అభ్యాసముగా చూడక పోయినట్లయితే, అది బాధాకరముగా ఉండవచ్చును. ఈ పత్రిక వ్రాయుట కొరకు తన ఉద్దేశమును చెప్పుట ద్వారా యోహాను తన ముగింపు మాటలను ప్రారంభించినాడు:

> *దేవుని కుమారుని నామమందు విశ్వాసముంచు మీరు నిత్యజీవముగలవారని తెలిసికొనునట్లు (oida) నేను ఈ సంగతులను మీకు వ్రాయుచున్నాను. ఆయనను బట్టి మనకు కలిగిన ధైర్యమేదనగా, ఆయన చిత్తానుసారముగా మనమేది అడిగినను ఆయన మనమనవి ఆలకించుననునదియే. మనమేమి అడిగినను ఆయన మన మనవి ఆలకించునని మనమెరిగిన (oida) యెడల మనమాయనను వేడుకొనినవి మనకు కలిగినవని యెరుగుదుము (oida). 1 యోహాను 5:13-15*

ఒక సామెత ఇలా చెబుతుంది. "ఏదైనా సత్యమని చాలా మంచిగా ధ్వనించినట్ల యితే, అది సత్యమగుటకు చాలా మంచిది." పరిశుద్ధాత్మ ద్వారా యేసు నుండి సమాచారమును పొందు తాడని యేసు ద్వారా అపొస్తలుడైన యోహానుకు చెప్పబడుట వలన, ఈ లేఖనము సత్యమని మనము నమ్ముచున్నాము (యోహాను 16:12, 13). బైబిలు నందలి పరిశుద్ధాత్మ వరుస ఆలోచనలను మనమనుసరించుదము, అప్పుడు మన ప్రార్థనా జీవితమునకు దృఢమైన పునాదిగా యోహాను ప్రకటనను మనము కలిగియుండవచ్చును:

- మనము దేవుని కుమారుని నామమందు విశ్వాసముంచవలెను. ఆయన మన వ్యక్తిగత జీవితపు చుట్టమని మనము నమ్మినట్లయితే, జీవితమనగా నేమో వివరించుటను గూర్చి మనమాలోచిం చునట్లు ఇది మనలను కదిలిస్తుంది. (యోహాను 1:3, 4). ఆయన మన జీవాధిపతి మరియు మన రాజు, రక్షకుడు(అపొ. కార్య. 3:15; 5:31). ఆయన మన ఉత్తరవాది మరియు శాంతికరమై యున్నాడు (1 యోహాను 2:1, 2).
- పైన చెప్పిన వాటిన్నిటిలో మనము దేవునితో సహవాసము కలిగియున్నామని మరియు మన మెల్లప్పుడూ ఆయన పిల్లలమని, పూర్తి అవగాహనతో ఎరుగుటతో జీవితమునకు ఎలా స్పందించ వలెనో, తెలుపునది పరీక్షింపబడిన మన విశ్వాసము. మనము దేవుని ఎరుగుదుము (యోహాను 17:3).
- దేవుని చిత్తమును గూర్చి మనము మంచి అవగాహన కలిగియున్నాము. మనము యేసును మన ప్రభువుగా అంగీకరించినప్పుడు దేవుని చిత్తమును అంగీకరించి యున్నాము ఎందుకనగా, యేసు ఎల్లప్పుడూ దేవుని చిత్తమును చేశాడు ఇప్పుడు చేస్తున్నాడు.
- వివిధ పరిస్థితులలో మనమెలా ప్రార్థించవలెనో మనమెరుగుదుము (లూకా 11:1-4; యోహాను 17:1-26; 1 తిమోతి 2:8).
- ఆయన మన ప్రార్థనలు విని అర్థము చేసికొంటాడని మనకు విశ్వాసమున్నది (రోమా 8:26, 27).
- మన ప్రార్థనలకు ఆయన జవాబిస్తాడని మనము పూర్తిగా నమ్ముతాము (యాకోబు 1:5-8; 5:14-18).
- సహాయము కొరకు మనము దేవుని అడుగక ముందు మన ప్రస్తుత పరిస్థితిని పరిశీలించినాము మరియు మనమడిగిన తరువాత ఆయన ఇచ్చే దానితో మనమేమి చేస్తామో ఆ ప్రణాళికను ఆయనకు చెప్పవలెను. యోహాను 17:1లో యేసు అడిగిన మాదిరి ప్రార్థనలోని మూడు విషయా లను గమనించండి. ఆయనకు ఏమి జరుగ బోతుందో యేసునకు తెలియును. సిలువపై వ్రేలాడుతుండగా ఆయన తన తండ్రిని మహిమ పరచగోరి, తన్ను మహిమపరచమని అడిగినాడు.
- పాపములో పట్టబడిన మన సహోదరుని కొరకు మనము ప్రార్థించవచ్చును, ఒక వేళ అది మరణకరమైన పాపము కానట్లయితే (1 యోహాను 5:16).
- మరణకరమైన పాపము చేసిన వారి కొరకు మనము ప్రార్థింపకూడదు.

మరికొన్ని "ఎరుగుట (oida)ల" తో యోహాను తన పత్రికను ముగించినాడు. అవి క్రైస్తవుల విశ్వాస విలువల ఏర్పాటుకు ప్రాధాన్యమైనవి. మన జీవితములలో ప్రతి గంట జీవితమును చూచుటకు అవి మార్గమును రూపిస్తాయి. ఆహా! లోకమును మన తండ్రియైన దేవుని నేత్రము లతో, మన ప్రభువైన యేసు క్రీస్తు నేత్రములతో మరియు ఈ పత్రిక వ్రాయుటకు యోహానును ప్రభావితము చేసిన పరిశుద్ధాత్మ నేత్రములతో చూచుట ఎంత అద్భుతము!

*"దేవుని మూలముగా పుట్టినవాడెవడును పాపము చేయడని యెరుగుదుము* *5:18*

*"మనము దేవుని సంబంధులమనియు, లోకమంతయు దుష్టునియందున్నదనియు ఎరుగుదుము"* *5:19*

*"మనము సత్యవంతుడైన వానిని యెరుగవలెనని (ginoskomen) దేవుని కుమారుడు వచ్చి మనకు వివేక మనుగ్రహించియున్నాడని యెరుగుదుము"* *5:20*

తరువాత పాఠములు, మనమేమి ఎరుగ (ginosko)గలమో అను దానినిగూర్చి యోహాను జాబితాతో కొనసాగుతాయి. ఎందుకనగా ఈ ప్రధానమైన వేదాంతములు, నైతికతలు మరియు అభ్యాసములను మన మెరుగుదుము (oida). మన చుట్టూఏమి జరుగుతుందో తెలిసికొని, నీతితో స్పందించుట కొరకు అవి క్రైస్తవుల విలువపద్ధతియై యున్నవి.

## చర్చ కొరకైన ప్రశ్నలు

1. ఎరుగుట అని తర్జుమా చేయబడిన రెండు గ్రీకు మాటలు యోహాను మొదటి పత్రిక వ్రాయుట కొరకైన అతని ఉద్దేశమునకు ఎలా సంబంధించి ఉన్నవి? ఈ రెండు మాటల అర్థములోని తేడాను వివరించుము. "దేవుని ఎరుగు" క్రమములో ఈ రెండు మాటలలో ఏ మాట మొదటి నేర్చుకొను క్రమమును సూచిస్తుంది? (ఈ పాఠము యొక్క ఉపోద్ఘాతములో యేసు ప్రకటనను చూడండి). మన తండ్రియైన దేవుని ఎరుగుట కొరకు మొదటి క్రమమును క్రైస్తవులు ఎలా నెరవేరుస్తారు? యోహాను పైన చెప్పిన నేర్చుకొను క్రమమును గ్రహీతలు తమ సోదరులను ఎలా ఎరుగుతారను దానికి ఎలా సంబంధింప జేసినాడు?

2. నీతిమంతులుగా తీర్పుబోధ క్రైస్తవులకు ఎలా పనిజేస్తుందో వివరించుము. దేవునితో, ఇతరులతో మరియు మనకు 'మనతో' ఉన్న సంబంధమును అపరా ధము ఎలా బాధిస్తుంది?

3. "దేవుని కుమారులుగా" క్రైస్తవుల గుర్తింపు ఒకటి లేక ఎక్కువ సహజ అవసరతలను తృప్తిపరు స్తుంది? క్రైస్తవులు కృప ద్వారా దేవుని పిల్లలయినారు. దేవుని మరియు మానవుల యొక్క విశ్వాసులైన పిల్లలను అభివృద్ధిపరచుట కొరకు ముఖ్యమైన సూత్రములలో ఒకటేమిటి? దేవుని పిల్లలను చెరపట్టుటకు సాతాను ఆయుధములను రెంటిని వ్రాయుము? ఈ ఆయు ధములను సాతాను ఎలా సంపాదిస్తాడు?

4. క్రింది లేఖనములలో గ్రహీతలు దేవుని వలన పుట్టినారని వారెలా తెలిసికొంటారో యోహాను వారికి చెప్పినాడు. దయచేసి ఇవ్వబడిన ప్రతి దానిలో అతని జవాబును ఇవ్వండి: 1 యోహాను 2:29; 3:9; 4:7; 5:1.

5. యోహాను తన పత్రిక యొక్క గురిని నెరవేర్చినట్లయితే, "ప్రియులు" నిత్యజీవము కలిగి ఉన్నారని వారికి తెలుసు, అదనముగా వారు తెలిసికొన్నదేమిటి? వారు ఎరుగగలిగిన ఈ అదనపు విషయముకొరకు దయచేసి హద్దులను వివరించుము.